APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 09-03-2025 | సంపుటి : 15 | సంచిక : 227 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

2లో



మహిళా సాధికారత ఒక్క మోదీతోనే సాధ్యం

2లో

## లెక్క తప్పిన ముఖ్యమంత్రి

### తెలంగాణ అప్పులపై అంచనాలు తలకిందులు

**సీఎం కుర్చీ ఎక్కాక అసలు అప్పు తెలిసిందట!**
**చావుకబురు చల్లగా చెప్పిన రేవంత్**
**ఆర్థిక పరిస్థితిపై ఆసక్తికర వ్యాఖ్యలు**
**అప్పులు రూ.3.5 లక్షల కోట్లు కాదు.**
**7 లక్షల కోట్లట**
**గ్యారంటీలపై ప్రశ్నిస్తే..**
**అప్పుల గుట్టువిప్పిన సీఎం**




**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అప్పులు రూ. 3.50 లక్షల కోట్లు కాదు. రూ.7 లక్షల కోట్లు గా ఉన్నాయన్న రేవంత్ రెడ్డి. 2014లో మే లో తెలంగాణఏర్పాటు చేసినప్పుడు రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.69 వేల కోట్లు. కేసీఆర్ పదేళ్ల కాలంలోనే రూ.6లక్షల కోట్లకు పైగా అప్పులుచేసి వెళ్లారని నెలకు ఉన్న ఆదాయం రూ.18,500 కోట్లబురో జీతాలు,పింఛన్లకు నెలకు రూ.6,500 కోట్లు, ఈ అప్పులకు వడ్డీలకు రూ.6,500 కోట్లు నెలకు మేం కట్టాలి. మేం తిన్నా తినకపోయినా టీ తాగినా, తాగకపోయినా ప్రతి నెల పదో తేదీ లోపు రూ.13 వేల కోట్లు చొప్పున కట్టాలి. మిగిలిన రూ.5 వేల కోట్లు, రూ.5,500 కోట్లతో మేం అభివృద్ధి, సంక్షేమం చేపట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ పరిస్థితుల్లో మీరు గ్యారంటీలు అన్ని ఎలా చేయగలరని మీడియా అడిగితే మీలాగే నేను కూడా రాష్ట్రానికి రూ.3.75 లక్షల కోట్ల అప్పు ఉందనుకున్నా. వచ్చే ఆదాయంతో అన్నీ చేయగలమని అనుకున్నా కుర్చీలో కూర్చున్న తర్వాత అసలు విషయం బయట పడిందని

మిగతా 2వ పేజీలో...




## అన్నగా మాటిస్తున్నా..

### తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తా

- మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది
- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళాశక్తి సభలో సిఎం రేంవత్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదన్నారు. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులవుతున్నారు. మహిళల సంక్షేమం కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు

మిగతా 2వ పేజీలో...

### మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- మహిళా వర్సిటికి అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి
- చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన
- ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సిఎం రేవంత్



2లో

## మగువల రక్షణే మకుటంగా పాలన

- మహిళా దినోత్సవ బహిరంగసభలో ప్రధాని
- మహిళల నేతృత్వంలోనే ప్రగతి పథంలో దేశం
- మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- గ్రామీణ మహిళలే భారత దేశానికి ఆత్మ
- మహిళా సారథ్యంలో విజయాల వెల్లువ



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
గతదశాబ్దకాలంగామహిళాభద్రతకు తమప్రభుత్వంఅత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. మహిళల నేతృత్వంలోనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని సగర్వంగా ప్రకటించారు.ఇంటికి ఆడపిల్ల ఆలస్యంగా వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తారు. కానీ, అదే అబ్బాయి ఆలస్యంగా వస్తే ఎందుకు ప్రశ్నించరు? ఈ ధోరణి మారాలి. అబ్బాయిలనూ ప్రశ్నించాలి అంటూ ప్రధాని మోడీ సమాజంలో పాతుకు పోయిన వివక్షాపూరిత ధోరణులపై ధ్వజమెత్తారు. గడిచిన

మిగతా 2వ పేజీలో...

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- పెండింగ్ బిల్లుల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దు
- ఉద్యోగుల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తాం
- ఉద్యోగుల జేఏసీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి హామీ



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ రెడ్డిప్రభుత్వంఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తుంది.తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేడు ఉద్యోగ సంఘాల జేఏసీతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జేఏసీ ప్రతినిధులు పలు డిమాండ్లను వినిపించారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ డీఏలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులకోసం సచివాలయం చుట్టూ తిరగొద్దని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులబకాయల్ని క్రమపద్ధతిలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు.రూ.8 వేల కోట్లబకాయల్ని క్రమపద్ధతిలో చెల్లిస్తామని స్పష్టం చేశారు. ప్రధానంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్

మిగతా 2వ పేజీలో...

## త్వరలో ట్రిబుల్ ఆర్‌లో కదలికలు

- నితిన్ గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 హైవేలను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉం టుంది. ఆరు ప్రాంతాల్లో భూసేక రణ పూర్తికాకపోవడంతో అంబర్ పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్–పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు

మిగతా 2వ పేజీలో...

## మోసమెక్కటే రేవంత్‌కు తెలుసు

- హామీల్లో కోతలు.. రైతుల వంఛన
- ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యం
- పూర్తిస్థాయిలో నెరవేరని ఏ ఒక్క హామీ
- మహిళలకు రూ.2500 ఇస్తానని ఇప్పటివరకు అతీగతీ లేదు
- కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో

మిగతా 2వ పేజీలో...

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని

### వెంటనే అమలు చేయాలి

- మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత



2లో




వరంగల్ ఎయిర్‌పోర్ట్‌తో

### అన్ని రంగాలు అభివృద్ధి

- దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2లో



### కోలుకున్న సబితమ్మ

- తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిక
- చికిత్స అనంతరం డిశ్చార్జ్
- ఆందోళనలో గులాబీ శ్రేణులు
- శుక్రవారం ఎర్రవెల్లి మీటింగ్‌కు హాజరు

2లో

## బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే

- బిజెపికి బీ టీమ్‌గా మారిన బిఆర్ఎస్
- అఖిలపక్షం పెట్టండని అంటూ డుమ్మా కొట్టారు
- రెండు పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క



**హైదరాబాద్- నీలగిరివార్త :**
బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని మరోమారు స్పష్టమయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపికి తోకపార్టీగా బిఆర్ఎస్ తయారయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరు కాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత

మిగతా 2వ పేజీలో...

## ఆడవాళ్ల జోలికెళ్తే.. అదే చివరిచూపు!

- వారి రక్షణకు ప్రత్యేకంగా యాప్ తీసుకొచ్చాం
- మహిళల రక్షణలో రాజీలేదన్న సిఎం చంద్రబాబు




**ఒంగోలు- నీలగిరివార్త :**
ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. అదే మీకు చివరి రోజు అవుతుందంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకువచ్చాం జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నా కుటుంబంతో పాటు వ్యాపారంలో భువనేశ్వరి పాత్ర కీలకం. హెరిటేజ్ సంస్థని భువనేశ్వరి డెవలప్ చేశారని ప్రశంసలు కురిపించారు.. ఇక, నా తల్లి పడిన ఇబ్బందులు మహిళలు పడకూడదనే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశానని గుర్తుచేసుకున్నారు.. గంజాయి, డ్రగ్స్ తాగి ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. మహిళలను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్తా. గత ఐదేళ్లు మహిళలు స్వేచ్ఛగా మాట్లాడిన పరిస్థితి లేదు. మహిళలను బలవంతంగా మీటింగ్ కి తీసుకువచ్చి బయటకు వెళ్ళకుండా చేసేవాళ్లు అని విమర్శించారు. అయితే, మహిళలు ఇంటి నుండి పని చేసేందుకు గ్రామాల్లో వర్క్ స్టేషన్లు పెడతాం. కంపెనీలు

మిగతా 2వ పేజీలో...




### సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

- ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

2లో

# కోలుకున్న సబితమ్మ

- తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిక
- చికిత్స అనంతరం డిశ్చార్జ్
- ఆందోళనలో గులాబీ శ్రేణులు.
- శుక్రవారం ఎర్రవెల్లి మీటింగ్‌కు హాజరు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒక్కసారిగా అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే ఆమెను పార్టీ నేతలు హుటా హుటీన ఆస్పత్రికి తరలించారు. సబితమ్మ నిన్న మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ తో అనేక మంది గులాబీశ్రేణులు, ఎమ్మెల్యేలతో ఎర్రవెల్లిలో జరిగిన సమావేశంలో హాజరయ్యారు. మొదటి విడత సమావేశం కాగానే లంచ్ ను చేసుకున్నారు. ఆ తర్వాత సబితకు ఇబ్బందిగా అన్పించడంతో అక్కడి నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ నేపథ్యంలోనే సబిత ఒక్కసారిగా అనారోగ్యంకు గురికావడంతో ఆమెను స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లారు. వెంటనే అడ్మిట్ చేసుకున్న వైద్యులు ఆమెకు పలు టెస్టులుచేశారు. సబితకు వడదెబ్బ తో పాటు అజీర్తి సమస్య వల్ల బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెకు సెలైన్ లు ఎక్కించి రాత్రి వరకు డాక్టర్లు అబ్జర్వేషన్ లో ఉంచుకున్నారు. ఆ తర్వాత ఆమె ఆరోగ్యం మెరుగు పడటంతో ఆమెను వైద్యులు డిశ్చార్జ్ చేశారు. ఆ తర్వాత రాత్రి సబితా ఇంద్రారెడ్డి హైదరబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో గులాబీ నేతలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు సబిత ఆరోగ్యంపట్ల ఆందోళనలకు గురయ్యారు. అంతేకాకుండా కార్యకర్తలు సైతం సబితమ్మకు ఏమైందని టెన్షన్‌కు గురయ్యారు. ప్రస్తుతం సబిత తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. కేసీఆర్ నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు మాజీ మంత్రుల తో ఎర్రవెల్లిలోని తన క్యాంపు ఆఫీసులో సమావేశం అయ్యారు.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న అనేక రాజకీయ అంశాలపై చర్చలు జరిపారు. మరోవైపు ఇటీవల బీసీ వాదంపై చోటు చేసుకుంటున్న పరిణామలు,మరోవైపు జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ శ్రేణులు ఏవిధంగా ముందుకు వెళ్లాలో? కేసీఆర్ తో నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచారం. మొత్తంగా గులాబీదళపతి మాత్రం గట్టి వ్యూహం తోనే సీఎంరేవంత్ ను ఎదుర్కొనేందుకు పావులు కదుపుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న అనేక రాజకీయ అంశాలపై చర్చలు జరిపారు. మరోవైపు ఇటీవల బీసీ వాదంపై చోటు చేసుకుంటున్న పరిణామలు,మరోవైపు జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ శ్రేణులు ఏవిధంగా ముందుకు వెళ్లాలో? కేసీఆర్ తో నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచారం. మొత్తంగా గులాబీ దళపతి మాత్రం గట్టి వ్యూహంతోనే సీఎంరేవంత్ ను ఎదుర్కొనేందుకు పావులు కదుపుతున్నారని తెలుస్తోంది.

# బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే


మొదటిపేజీ తరువాయి..
ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీమంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సెస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదన్నారు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిల పక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

# ఆడవాళ్ల జోలికెళ్తే.. అదే చివరిచూపు!

మొదటిపేజీ తరువాయి..
తీసుకువచ్చే బాధ్యత నాది.. పని చేసే విధానం మీదని సీఎం చంద్రబాబు అన్నారు.. చైనా, జపాన్‌లో జనం సంఖ్య తగ్గిపోతుంది. సంపాదించింది అనుభవించడానికి కూడా వారసులు లేకుండా పోతున్నారన్న ఆయన.. గతంలో ఒక్కరినే కనమని చెప్పాను. ఇప్పుడు వీలైనంత ఎక్కువ మందిని కనమని చెబుతున్నాను. గతంలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అవకాశం లేకుండా చట్టం చేశాం. ఇప్పుడు ఇద్దరి కంటే తక్కువ ఉంటే పోటీ చేసే అవకాశం లేకుండా చట్టం తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 ఇస్తాం. ఐదు మంది పిల్లలు ఉన్నా.. 60 వేలు ఇస్తామన్న ఆయన.. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఎన్ని సార్లు అయినా మెటర్నిటీ సెలవులు ఇస్తాం అన్నారు.. విజన్ 20-20 ఇచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశాం. 2047కి ప్రపంచంలో అగ్ర దేశంగా భారత దేశం ఉంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రతన్ టాటా ఛైర్మన్ అయిన తరువాత టాటా కంపెనీని ఆకాశానికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెడుతున్నాం అన్నారు..మహిళల కోసం 45 శాతం పెట్టుబడి రాయితీ ఇస్తున్నాం. ప్రజల కోసం వాట్సాప్ గవర్నర్ తీసుకు వచ్చాం.. ఏ పని కావాలన్నా వాట్సప్ గవర్నర్ లో అయిపోతుం దన్నారు.. వాట్సాప్ ద్వారా 200 సర్వీసులు ఆన్ లైన్ లో పెట్టాం? రాబోయే రోజుల్లో వెయ్యి సర్వీసులు పెడతామని వెల్లడించారు.. మహిళలు ఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాం. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ లాంటి ప్రత్యేక కాఫీ షాప్ లాగా కావాల న్నారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిం చే బాధ్యత నాది అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- మహిళా వర్సిటికి అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి
- చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన
- ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సిఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ. 550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నానన్న సీఎం.. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభు త్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీ పడేలా కార్యాచరణ తీసుకుంటున్నా మని తెలిపారు. అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. హైదరాబాద్ కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర ఉందన్నారు. ఈ వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్పకీర్తి అని అన్నారు. ఈ వర్సిటీలో పలు నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడిన ఆయన వర్సిటీ అభివృద్ధి పనులకు రూ. 500 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అంతర్జాతీయ యూనివర్సిటీలతో పోటీ పడాలన్నారు. ఇక్కడ చదివిన ప్రతి ఆడబిడ్డ ప్రపంచ స్థాయిలో రాణించాలన్నారు. రెండున్నరేళ్లలో వర్సిటీ నిర్మాణం పూర్తవుతుందన్నారు. వర్సిటీ నిర్మాణానికి నిధుల ఢోకా ఉండదన్నారు రేవంత్. అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తారని అన్నారు రేవంత్.రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చా రని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు సీఎం రేవంత్. మహిళలకు ఏపాత్ర ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహి స్తారని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహి ళల భాగస్వామ్యం పెరగాలన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మహిళలకు బస్సుల్లో ఫ్రీజర్నీ కల్పించామన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్‌తో అన్ని రంగాలు అభివృద్ధి

**దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను శనివారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు. వరంగల్‌కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భగా అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని.. దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా ఇక్కడి సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని గుర్తుచేశారు. ఏపీలో ఐదు డివిజన్లు ఉన్నాయని... హైదరాబాద్ తర్వాత పెద్ద మహానగరం వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వచ్చిందని తెలిపారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్‌ను ఎవరో వచ్చి తామిచ్చామని చెప్పుకుంటే పర్వాలేదన్నారు. రాష్ట్రంలో



గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్‌కు ఇండస్ట్రీస్ రాలేదు రా వాల్సినటువంటి ఎయిర్‌పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా ఇంకా రాలేదని చెప్పారు. తమ అందరి కృషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని అన్నారు. చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో తామంతా పనిచేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌తో సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. బీజేపీలో గెలిచిన కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రం గురించి ఏం పట్టనట్టుగా ఉండటం బాధాకరమని చెప్పారు. ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి పనులకు బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను అతిపెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయాలనుకుంటున్నారని అన్నారు.వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ కళా సాకారం అవుతున్న వేల దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లిలో ఉన్న కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరామని చెప్పారు. వెంటనే స్పందించిన అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజతలు తెలిపారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ ను సారపాక (భద్రాచలం)వరకు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు.

# అన్నగా మాటిస్తున్నా..

మొదటిపేజీ తరువాయి..
చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు. గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు.

# మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

**మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ. 2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న



బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు.అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం.మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి.ఇళ్లలో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరి కాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలున్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పని చేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు.

# త్వరలో ట్రిబుల్ ఆర్‌లో కదలికలు

మొదటిపేజీ తరువాయి..
ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగామ - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ. 18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ. 300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న ఢిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

- ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్- నీలగిరివార్త :**
డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు. కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు.

# లెక్క తప్పిన ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి..
రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటికీ నేను గ్యారంటీల గురించి చెప్పడం లేదు. నేను అప్పులకు తిరిగి చెల్లించే గ్యారంటీల గురించి చెబుతున్నా! నేను గ్యారంటీలు చేయమని చెప్పడం లేదు. మా పరుగు సాగుతోంది. మా పరుగును సాగనివ్వండి.వేగం ఉత్తేజాన్నిస్తుంది. కానీ చంపేస్తుంది తెలుసుగా! అన్నారు రేవంత్ రెడ్డి. మోదీ ఢిల్లీలో అనేక గ్యారంటీలు ఇచ్చారు. ఎవరూ మోడీని ప్రశ్నించడం లేదన్న రేవంత్‌రెడ్డి మోదీ గ్యారంటీలకు వ్యతిరేకమైతే ఢిల్లీలో ఎందుకు గ్యారంటీలు ఇచ్చారు. మేం 25 లక్షల రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణాలను మూడు నెలల్లోపు మాఫీ చేశాం. భారతదేశంలో తొలిసారి నేను ఇంత రుణమాఫీ చేశా ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని చెప్పా!

# మగువల రక్షణే మకుటంగా పాలన

మొదటిపేజీ తరువాయి..
పదేళ్లలో మహిళలభద్రతకు,మహిళ ల పై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని, చట్టాలను, నిబంధనలను సవరించామని తెలిపారు. అత్యాచారం వంటి కిరాతక నేరాలకు పాల్పడేవారికి మరణశిక్ష విధించేలా చట్టాలను కఠినతరం చేశామని ప్రధాని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన ఆవశ్యకతను ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మ వంటి వారని, వారిని విస్మరిస్తే దేశాభివృద్ధి అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలాది మంది ముస్లిం మహిళల జీవితాలను నాశనం కాకుండా కాపాడామని, ఇది మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. మహిళల నేతృత్వంలోని అనేక సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వయం సహాయక సంఘాల నుంచి కార్పొరేట్ కంపెనీల వరకు మహిళలు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతున్నారని, ఇది దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాద బలంతోనే తాను ఈ రోజు ప్రపంచంలోనే అత్యంత ధనికుడిగా నిలిచానని భావోద్వేగంతో ప్రకటించారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

మొదటిపేజీ తరువాయి..
మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కూడా బీఆర్ ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని పేర్కొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మొదటిపేజీ తరువాయి..
కల్పించాలనే ఆలోచనలోతెలంగాణ రాష్ట్ర సర్కార్ ఉంది. అందుకు సంబంధించిన ముసాయిదా బిల్లును కూడా సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ బిల్లునుకూడా సిద్ధం చేయడం తో పాటు నిన్న కేబినెట్ భేటీ ఆమోద ముద్ర కూడా పడింది. ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఆ బిల్లుకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించి షెడ్యూల్ 9కి మార్పు చేసి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచుకునే అవకాశం కల్పించాలని కేంద్రాన్ని ప్రభుత్వం కోరనుంది.

# మోసమొక్కటే రేవంత్‌కు తెలుసు

మొదటిపేజీ తరువాయి..
జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరెలు, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ, పింఛన్ల పెంపు బంద్ అయినయి. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు. ఇప్పుడేమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు ఆదివారం 9-3-2025





# జార్జ్ ఫార్మసీ కాలేజీలో ఉమెన్స్ డే మరియు స్పోర్ట్స్ కార్నివాల్ వేడుకలు






స్థానిక జార్జ్ ఫార్మసీ కళాశాల నందు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే మరియు స్పోర్ట్స్ కార్నివాల్ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ డే ముఖ్య అతిథి గా హాజరైనటువంటి ప్రకాశం జిల్లా డిసిబ శ్రీమతి డి జయ గారు మాట్లాడుతూ స్త్రీ పుట్టుక చాలా గొప్పదని ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలలో స్త్రీలు తమ శక్తిని చాటుతూ ముందుకు దూసుకెళ్తున్నారని మగువ తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులకు తెలియజేశారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్నివాల్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి కళాశాల డైరెక్టర్ శ్రీ ఆదిమూలపు సతీష్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్నివాల్ జరుగునని అలాగే విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇచ్చే ఈవెంట్స్ ను జరిపించడంలో కళాశాల ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు విద్యార్థుల యొక్క ఆనందమే కళాశాల లక్ష్యమని తెలియజేశారు ఈ పోటీలలో క్రికెట్ నందు ప్రథమ స్థానం సాధించిన జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలకు మరియు వాలీబాల్ నందు విజయం సాధించిన విద్యార్థి ఫార్మసీ కళాశాల విద్యార్థులకు అలాగే పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా జయరాం, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సునీత, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ అశోక్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ముజీబ్ మరియు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల జూనియర్ కళాశాల సి ఓ ఈ గురుకుల పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**ఉపాధ్యాయినీలకు బహుమతులను అందజేసిన ప్రిన్సిపాల్ ఎస్. కళ్యాణి**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ గిరిజన గురుకుల జూనియర్ కళాశాల సి ఓ ఈ పాఠశాల లో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పీఎం శ్రీ లో భాగంగా మహిళా సాధికారత అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. కళ్యాణి మాట్లాడుతూ మహిళా సాధికారత వైపు అడుగులు వేయాలని తెలిపారు. గిరిజన బాలికలు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయనీలకు బహుమతులను ప్రిన్సిపాల్ కళ్యాణి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని లు అధ్యాపకులు విద్యార్థినిలు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం ఆచూకీ లభ్యం

**-30 రోజులుగా కనిపించని మహిళ ఎక్కడ ఉన్నట్లు?**

**-మహిళను ఎవరైనా బలవంతంగా కిడ్నాప్ చేశారా ?**

**-మిస్టరీగా మారిన మహిళ అదృశ్యం ఎటు తేల్చని పోలీసులు.**



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 9

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మహిళా అదృశ్యం ఆచూకీ లభ్యం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామానికి చెందిన కుందూరు వసంత భర్త జితేందర్ రెడ్డి 45 సంవత్సరాలు 30 రోజులుగా కనిపించకుండా పోయిన కుందూరు వసంత మద్దిరాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భర్త మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు 30 రోజుల తరువాత అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం అవ్వడం జరిగినది శుక్రవారం వసంత నల్గొండ పట్టణం లో దొరికినట్లు శనివారం ఎస్సై వీరన్న తెలిపారు కుందూరు వసంతను భర్త కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగినది.

# మాధవరం గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 8




మునగాల: మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామ పంచాయతీ నందు మహిళా దినోత్సవ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలకు క్రీడాకార్యక్ర మాలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్,ఏపీవో శైలజ, మాధవరం పంచాయతీ సెక్రటరీ, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది , ఆశావర్కర్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, మరియు గ్రామ పెద్దలు,రాజకీయ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మహిళలకు అధిక ప్రాధాన్యత

**పార్టీ కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పిసిసి సభ్యులు , పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాజకీయాలలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని, గత నాలుగు దశాబ్దాల నుండి తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో మహిళా ప్రజా ప్రతినిధులను ప్రోత్సహించి, వారిని అనేక పదవులు ఇచ్చారని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు శనివారం నాడు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం, మహిళలకు శక్తి అవార్డుల ప్రదా నోత్స వం కార్యక్రమంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ తో కలిసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కోరుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి జిల్లాకు రెండు మెగావాట్ల సోలార్ ఎనర్జీ సబ్సిడీ పథకం మహిళా సంఘాలకు కేటాయించారని, మహిళా సంఘాలకు జిల్లా కు యాభై ఎలక్ట్రికల్ బస్సులు నిర్వహణ కోసం ఇస్తున్నారని అన్నారు. మహిళా పొదుపు సంఘాలను బలోపేతం చేస్తున్నారని, మెప్మా స్థానంలో మెరుగైన ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడంతో పేద మధ్యతరగతి మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమం లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని అన్నారు. మహిళలకు సంబంధించిన ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు తమ దృష్టికి తీసుకుని వస్తే, పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని, నేటి చట్టాలు మహిళలకు రక్షణా వున్నాయని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గం మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు శక్తి అవార్డు లను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ తిరుమల రావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, మాజీ కౌన్సిలర్ లు బైరు శైలేందర్, గండూరి రాధిక రమేష్, కమలా చంద్రు నాయక్, కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, జాటోతు లక్ష్మి మకట్ లాల్, కుంభం రేణుక, సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, గాజుల రాంబాయమ్మ, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మాధవ రెడ్డి, సుధీర్ శ్రావ్య రెడ్డి, నియోజకవర్గం ప్రెసిడెంట్ కరిముల్లా బేగ్, చింత సుధీర్, సంజయ్,జోహార్, చంచల నిఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కళాశాల వసతిగృహంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలకు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జరుపుల లక్ష్మీ తిరుపతి**

దేవరకొండ నీలగిరి వార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం (పట్టణం లోని) బీసీ కళాశాల వసతి గృహ మహిళ ఉద్యోగులకూ కార్మికులతో కలిసి కేక్ కట్ చేయించి వారిని శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జరుపుల లక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళా శక్తి ధీరత్వం, వీరత్వం ,మాతృత్వం కలగిన ఒక ధృడమైన బలం గల మహిళా తెలంగాణ ఉజ్జ్వల భవిష్యత్తు మన మహిళలలే అని ఆమె కొనియాడారు .ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుంది అని తెలియజేసారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ ,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 కొనసాగుతుందని తెలియజేసారు .ఆర్టీసీ లో మహిళా సమైక్య సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా బస్సులకు యజమానులను చేసి వారిలో ఆర్థిక వృద్ధి సాధించడం లక్ష్యంగా ముందుకు వెళతామని ఆమె అన్నారు .ఇలా ఎన్నో పథకాల తో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు .

ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రేణుక, చందంపేట ఏపీవో వర లక్ష్మి, జరుపుల తండా మాజీ సర్పంచ్ సరోజ-జగన్ మరియు హాస్టల్ వర్కర్స్ లలిత, రమణమ్మ, విద్యార్థినిలు తదితరులను సన్మానించడం జరిగింది.



# "ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో మహిళాదినోత్సవ వేడుకలు"

**మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి**

**మునగాల మహిళా మండల అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి**





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ ఆశ్రమంలో శనివారం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృసంఘం వారిఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవం,ఈ సందర్భంగా మునగాల మండల మహిళ అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి కేక్ కట్ చేసిన అనంతరం అనాధాశ్రమం లో ఉన్న అనాధలకు మాతృ సంఘం తరఫున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మహిళా అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారని అన్నారు,మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ,మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారని వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక , వ్యాపార రంగాలలో, కళలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని,సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని అలాగే రాజ్యాంగంలో కూడ మహిళలకు ఫండమెంటల్ రూల్స్, మహిళల హక్కులు చట్టాలు రూపొందించి మహిళలకు సముచిత స్థానం కల్పించారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు కాశి నాగర్జున, రమాదేవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, వెలుద వెంకటప్ప చారి, చండూరి జయప్రద, మోత్కూరు సమాచారం, అన్నపూర్ణమ్మ, బిక్షువమ్మ, రమ్య, నాగరాజు, బంగారపు శ్రీనివాస్,కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కానిస్టేబుల్ జ్యోతిని ఘనంగా సన్మానించిన ఎస్సై ప్రవీణ్ కుమార్



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న జ్యోతి అనే మహిళా కానిస్టేబుల్ కు మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ.లు శ్రీనివాసరెడ్డి, వెంకటరత్నం లతోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీ లేని సమాజాన్ని నిర్మిద్దాం

**ఐద్వారాష్టకమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల :- శ్రమ దోపిడి లేని సమాజాన్ని నిర్మించాలని. ఆడ మగ తేడా లేకుండా సమాన పనికి సమాన వేత ఇవ్వాలని ఐద్వా రాష్ట్రకమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బచ్చల కూర మంగమ్మ అధ్యక్షతన జరిగిన " గౌరవంగా జీవించడం మాహక్కు " అనే అంశం పై నిర్వహించిన సెమినార్ లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ న్యూయార్క్ పట్టణంలో 25 వేల మంది మహిళలు ఫ్యాక్టరీలో పనిచేసే వాళ్లు వీళ్లకు మగవాళ్ల కంటే ఆడవాళ్లకు తక్కువ వేతనం ఇచ్చి పని చేయించుకునే వాళ్లు మార్చిలో అమెరికాలోని న్యూయార్క్లో మహిళా కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రసూతి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలని, పిల్లల బాగోగులు వారికి ఉచిత విద్యను అందించడం, ఓటింగ్ హక్కును కల్పించాలని, పనిచేసే చోట మెరుగైన వసతులు కల్పించాలని పని గంటలు తగ్గింపు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా 146 మంది మహిళలు అప్పటి ప్రభుత్వం కాల్చి చంపింది అన్నారు నాటినుండి ప్రపంచవ్యాప్తంగా మహిళలు మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటుంది అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న నేటికీ సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతుంది వేతనం ఇచ్చే దగ్గర ఇంకా మగ ఆడ అనే తేడా చూపుతున్నారు పని ప్రదేశంలో మహిళలకు సౌకర్యాలు కల్పించడం లేదు. ఇవాళ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు. భ్రూన హత్యలు,ఆడపిల్లలు పుట్టిందని అంటే ఈసడించుకుని పరిస్థితి ఇంకా దాపురించిందని అన్నారు. స్త్రీ లేనిదే జననం లేదు స్త్రీ లేనిదే గమనం లేదు అసలు స్త్రీ లేనిదే సమాజం లేదనిఅలాంటి స్త్రీని నేటి సమాజంలో ఆదుకోలేకపోతుందన్నారు అడుగడుగున అవమానాలు వివక్షత ఎదుర్కొంటుందని అన్నారు. ఈరోజు పురుషులతో సమానంగా తమను గుర్తించాలని ఇవ్వాలని ఉద్యమిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా )మండల అధ్యక్షురాలు బచ్చల కూర మంగమ్మ జిల్లా కమిటీసభ్యులు ఖాజాబీ, వెంకట కోటమ్మ, చంద్రకళ, విజయలక్ష్మి, మైసమ్మ, నాగమ్మ, రాములమ్మ, ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించాలి

**మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఘనంగా మహిళా దినోత్సవం**

**మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు**





నీలగిరి వార్త: మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 08:
ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని పట్టుదల ఉంటే ప్రతి విజయం మహిళదేనని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు.శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకోని మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డా. శివదయాల్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ప్రతి రంగంలో మహిళలు ముందువరుసలో ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహి ళలను అన్ని రంగాల్లో ముందుండా లని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపు నూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్ లు రాగి అశోక్, లక్ష్మీనారాయణ, ఎస్.డి.క్రిష్ణ, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బాని, హరిత, వేదావతి, స్వరూప, సాదిక్, మైసన్, ఉమర్, తాహేర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.
కిరణ్ కుటుంబాఎన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పిట్లంబేస్ కు చెందిన కిరణ్ హైద్రాబాద్ ఆసుపత్రికి తీసుకెల్తుండగా మార్గమధ్యలో చనిపోయిన విషయాని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెల్లగా శనివారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్ళి కుటుంభ సభ్యులను ఓదార్చారు.రోడ్డు ప్రమాదంలో కిరణ్ మృతి చెందడం బాధాకరం అని ఆయన అన్నారు.కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటా మని ఆయన భరోసానిచ్చారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 08:
మెదక్ మండలం పేరూరు గ్రామంలో శనివారం రోజు ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ మహోత్సవంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఆంజనేయ స్వామి అను గ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పి ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్, మాచవరం,పిఎసిఎస్ చైర్మన్ లు హనుమంత్ రెడ్డి, సీతారామయ్య నాయ కులు జయరాం రెడ్డి,కిష్టయ్య, ప్రభాకర్,రామచంద్ర రెడ్డి, ఏగొండ,రాములు,మల్లేశం, శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి,అంజగౌడ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు పూలమాల వేసిన సీపీఐ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ చెక్కపెల్లి బస్టాండు వద్ద గల చాకలి ఐలమ్మకు పూలమాల వేసి సీపీఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి.రాములు సీపీఐ పార్టీ జిల్లా నాయకురాలు కేవి అనసూర్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళల పట్ల అరాచకాలు ఆపాలని పసిపిల్లల పై అరాచకాలు ఆగాలని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పావలా వడ్డీ రుణాలు మహిళా సంఘాలకు ఇస్తామని రుణమాఫీ లు చేస్తామని మాటలు నిలబెట్టుకోవాలని మహిళలకు సంక్షేమ%శీ% కలిగించాలని పెన్షన్ 4 వేలు ఇవ్వాలని 33% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనిత తేలు.సరోజన రఫియా సుల్తానా సోఫియా తదితర మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరుణా తార మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వంట గది నుండి అంతరిక్షం వరకు ప్రతి పనిని మహిళలు సమర్ధవంతంగా నిర్వహించగలరని అన్నారు. గత 11 ఏళ్లుగా నరేంద్ర మోది పాలనలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని చట్ట సభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్ కల్పించి పార్లమెంట్ లో చట్టం చేసిన ఘనత నరేంద్ర మోదిధి అని కొనియాడారు. సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల పథకం, లక్ పత్ దిది పథకం, భేటీ పడావో భేటీ బచావో, డ్రోన్ ధిది పథకం, ముద్ర యోజన ద్వారా మహిళలకు రుణాలు ఇలా మహిళలకి ఎన్నో ప్రత్యేక పథకాలు కల్పించి ఆర్థికంగా మహిళలకి ఒక అన్నగా మోది అండగా ఉంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను, మహిళా లాయర్ నీ, సామాజిక కార్యకర్తలను, వైద్యురాలిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మొర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి హరిక, పట్టణ అధ్యక్షురాలు బాలమని, సుశీల, హరిక, లక్ష్మి, యాదమ్మ, స్వప్న, రజిత , ధనలక్ష్మి, వర లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి, సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 08:
మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.అలాగే ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు,ఐపీ వార్డు,ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి,ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి,వైద్యులు, నర్సులు,సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.
అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు? ఏం అయ్యింది? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడుగగా ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు.
తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదే విధంగా వైద్యులు,నర్సులు,సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను,మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి,వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని,ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు.యాంటీబయోటిక్స్,పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని,రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు,సిబ్బంది,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలు వద్దకే వెళ్లిన న్యాయమూర్తి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం అదనపు జూనియర్ సివిల్ జడ్జి %ఒ% అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బట్టు దీక్ష ఒక కేసులో బాధితురాలు వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. గత నెల టెక్రియల్ బైపాస్ వద్ద హర్యానా కు చెందిన లారీ ఆర్టీసీ బస్సు ను డీకొట్టగా బస్సు లో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు స్వప్నకు కాలు విరగడం జరిగింది. ఈ కేసు విషయంలో డ్రైవర్ ప్రయాణికురాలు మధ్య రాజీ కుదుర్చుకోవడం జరిగింది. ఈ సందర్బంగా లోక్ అదాలత్లో ఈ కేసు కొట్టివేస్తున్న ట్లు జడ్జి దీక్ష తెలిపారు.ఈ కార్యక్రమంలో బెంచ్ మెంబర్లు, న్యాయ వాదులు జడల రజనీకాంత్, వేనుప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రాంతీయ హాస్పిటల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో సూపర్ండెంట్ డాక్టర్ పెంచలయ్య ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్ మరియు డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు అందరిని ఘనంగా సన్మానించడం జరిగినది. పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా రోజుకు లక్షల రూపాయల మట్టి తరలింపు

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి**



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 8
అంతర్గాం మండలం ముర్ మూర్లో అనుమతులు లేకుండా రోజుకు లక్షల రూపాయల మట్టి తరలిస్తున్నారని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి ఆరోపించారు. ఈ సందర్భంగా కౌశిక హరి మాట్లాడుతూ అంతర్గాం మండలంలో రోజుకు లక్షల రూపాయల మట్టిని తరలిస్తున్నారని ఏ ఒక్క అధికారి కూడా దీనిపై చర్యలు తీసుకోవడం లేదని అసలు ఇక్కడ ఎంత మట్టి తీయడానికి అనుమతులు ఉన్నాయని ఎంత మట్టిని రోజుకు తరలిస్తున్నారని ఎటువంటి ఆధారాలు చూపేందుకు ఒక్క అధికారి కూడా ఈ మట్టి నిల్వలు వద్ద లేకపోవడం విడ్డూరమని అసలు రామగుండం నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని ఒక కలెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో జరగవలసిన ఈ యొక్క పనికి మైనింగ్ అధికారులు , రెవెన్యూ అధికారులు కానీ ఏ ఒక్కరు కూడా ఈ ప్రాంతంలో కనిపించడం లేదని అసలు ఇదంతా ఎవరి అండదండలతో జరుగుతుంది ప్రభుత్వానికి ఏమైనా ఆదాయం వస్తుందా లేదా చెప్పే నాథుడే కరువయ్యారని ఏ ప్రభుత్వం వచ్చినా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ఆ ఆదాయంతో అక్కడి గ్రామాల అభివృద్ధికి ఆ యొక్క ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఉండాలి తప్ప ఏ ఒక్కరి జేబు నింపడానికి కాదని ఇలా చేయడం వల్ల ప్రభుత్వ అధికారులకు చెడ్డ పేరు వస్తుంది తప్ప అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు దీనివల్ల ఎటువంటి ఉపయోగం లేకుండా పోతుందని కౌశిక హరి అన్నారు. ప్రభుత్వం వేలంపాట వేసి ఒక వే బిల్లు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా రూపకల్పనలు చేయాలి తప్ప ఎవరో చెప్పారని లక్షల రూపాయల విలువచేసే ఇక్కడి ప్రజలకు సంబంధించిన మట్టిని తీసుకువెళ్లి బడాబడా వ్యాపారులకు అమ్ముకోవడానికి అనుమతులు ఎలా ఇస్తారని ఇప్పటికైనా స్థానిక అధికారులు , జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని లేనిపక్షంలో ముర్మర్ మట్టి డంప్ యార్డ్ వద్ద పనులను అడ్డుకోవడం జరుగుతుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి డిమాండ్ చేశారు.

## మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం

**జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మెగా లోక్ అదాలత్ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్అదాలత్ జరిగింది. అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమని అన్నారు.

**కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం**

మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మహిళా న్యాయవాదులను కోర్టు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్ పుప్పాల భాను కృష్ణ, ఏపీపి విక్రాంత్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నాగుల తిరుమల్ గౌడ్ విద్యాసాగర్ రావు రేగుల దేవేందర్ పోత్తురు అనిల్ కుమార్ గోపికృష్ణ, కటకం జనార్ధన్ పెంట రాజు గొంటి శంకర్ ,నక్క దివాకర్, గుజ్జ మనోహర్ బొడ్డు గంగరాజు గుండా రవి నాగుల సంపత్ కుమార్ బీమా మహేష్, గడ్డం సత్యనారాయణరెడ్డి గోగిఖరి శ్రీనివాస్ బొజ్జ నరేష్ నర్సింగరావు మహేష్ అనిల్ మల్లేష్ జనార్ధన్ శ్రీకాంత్ ఆదిత్య నాగేంద్రబాబు మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత పద్మ సరితా పావని నయమా నాసారి మమత తదితరులున్నారు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు ఉన్నారు.

## కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులకు, గౌరవ ఏ.ఎస్.పి కామారెడ్డి చైతన్య రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.. అదేవిధంగా గౌరవ ఏఎస్పీకి మహిళా కానిస్టేబుల్స్ అధికారుల చేత సత్కరించడం జరిగింది.

# సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్ నియామకం

**గట్టు శ్రీనివాస్‌ని ప్రశంసించి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట రూరల్ టేకుమట్ల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ సినియర్ నాయకులు తెలంగాణ పర్యటన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గట్టు శ్రీనివాసు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారికి సూర్యాపేట పట్టణంలోని వారి స్వగృహంలో పలువురు కాంగ్రెస్ నాయకులు యువకులు అభిమానులు ప్రశంసించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి, మాజీ మంత్రి జానరెడ్డి కి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డికి, పిసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, షఫీ వుల్లా, ఎడ్ల వీరమల్లు యాదవ్, వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, ధర్మ నాయక్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో సమానత్వం కోసం పోరాడాలి

**పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు వీరబోయిన సంపూర్ణ**




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 08

మునగాల:మహిళలపై రోజురోజుకు అన్ని రకాలుగా హింస, దాడులు, అణిచివేత పెరుగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా మహిళలు పోరాడుతూ, అన్ని రంగాలలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా నాయకురాలు వీరబోయిన సంపూర్ణ పిలుపునిచ్చారు. మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగామహిళా దినోత్సవం కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక, పీడిత మహిళలందరూ ఈరోజు మాది అని ఆత్మవిశ్వాసంతో ప్రకటించుకున్న రోజే అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం మార్చి 8 అని అన్నారు. పోరాడే మహిళలందరూ తమ పోరాటాలను సమీక్షించుకొని, ఒకరికొకరు సంఘీభావం తెలుపుకునే అత్యంత గొప్పదినం ఈ రోజేనని ఆమె అన్నారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన హక్కులు కల్పిస్తూ పని ప్రదేశాలలో వేధింపులు, అణిచివేతలు లేకుండా ఉన్నప్పుడే స్త్రీ, పురుష సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. పురాణాలు, వేదాలు, మనుధర్మ శాస్త్రాలు అనేక సంవత్సరాల నుండి మహిళలని చిన్న చూపుకు గురిచేస్తూ ఆచారాల పేరుతో అణిచివేశారని వీటికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.ఈకార్యక్రమంలో పిఓడబ్ల్యు మండలనాయకురాలు ధరావత్ అనసూర్య, బూరగోమ్ముల గోపమ్మ, పొన్నం రమాదేవి,తెలిబోయిన మౌనిక, సంధ్య,మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథి గా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరి పాలన విభాగం మహిళా అధికారు లతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్‌ను సీజ్ చేసిన అధికారులు

**రెండు సంవత్సరాల నుండి పన్నులు చెల్లించని యాజమాన్యం**

హనుమకొండ నీలగిరి వార్త.



డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ ను బల్దియా అధికారులు శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ హన్మకొండ సుబేదారి ప్రాంతం లోగల డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా బల్దియా కు చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ. 2 లక్షల 56 వేలు బకాయి ఉందని పన్నును చెల్లించాలని కోరుతూ పలుమార్లు నోటీసులు జారీ చేశామని స్పందించ లేదని అనంతరం రెడ్ నోటీసు కూడా అందజేయడం జరిగిందని అయినను స్పందించకపోవడం వల్ల కమిషనర్ ఆదేశం మేరకు సీజ్ చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో యూసఫోద్దీన్ ఆర్ ఐ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ముఖ్య అతిథి గా హాజరైన హన్మకొండ యం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి. యం. జీ.యం లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పై హెల్త్ మినిస్టర్ తో చర్చించి పరిష్కరిస్తా.నెల రోజుల్లో హెల్త్ మినిస్టర్‌ని యం.జి.యం కు ఆహ్వానిస్తాం. యం. జి యంలో ఉద్యోగుల కొరత తీర్చడానికి ఇతర జిల్లాల్లో ఉన్న 150 నర్సింగ్ ఆఫీసర్స్ ని డిప్యూటేషన్ మీద యం జి యంకు తీసుకొస్తాం.హన్మకొండ యం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి హామీ. 08.03.2025 రోజున ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఐ యన్ టీ యూ సి యం జి యం బ్రాంచ్ కమిటీ అధ్యక్షురాలు శాంతి కుమారి అధ్యక్షతన ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హన్మకొండ యం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా యం జి యం బ్రాంచ్ అధ్యక్షురాలు శాంతి కుమారి మరియు ప్రధాన కార్యదర్శి ప్రీతి సజని, గౌరవ అధ్యక్షురాలు ప్రేమలత గారలు మాట్లాడుచూ యం. జి.యం లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని యం. ఎల్.ఏ ద్రుష్టి కి తీసుకెళ్లి రీప్రజెంటేషన్ ఇచ్చినారు.

ఈ కార్యక్రమానికి ఐ. యన్. టీ. యూ. సి వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ హాజరై మాట్లాడుచూ త్వరలోనే ముఖ్య మంత్రి గారు పెండింగ్ లో ఉన్న నాలుగు డి. ఏలు, పి. ఆర్.సి,మరియు ఇతర పెండింగ్ బిల్లులు అన్నీ కూడా ఇవ్వనున్నారని, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యం. జి.యం లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్నీ సమస్యలు యం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి గారు హెల్త్ మినిస్టర్ ద్రుష్టి కి తీసుకెళ్లి 150 మంది నర్సింగ్ ఆఫీసర్స్ ని వెంటనే యం.జి.యం కు తీసుకు రావాలని, ఉద్యోగుల పని భారం తగ్గించాలని కోరారు.నర్సింగ్ సూపరింటెండెంట్ అర్పిని ఆనంద్ మాట్లాడుచూ యం.జి. యంలో ఐ. యన్. టీ. యూ.సి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరుకోవడం చాలా ఆనందం గా ఉందని చెప్పినారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ సల్మా మాట్లాడు చూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల విశిష్టత గూర్చి వివరించారు.

యం.ఎల్. ఏ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుచూ యం.జి.యం హాస్పిటల్ అభివృద్ధి కొరకు మంత్రి కొండా సురేఖ తో చర్చించుకుని ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు అయినా తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని,యం.జి.యం అంటే పేద ప్రజల కు దేవాలయం లాంటి దని ఉద్యోగులు అంకిత భావం తో సేవలు అందించాలని, యం జి యం లో డాక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్స్ కొరతను త్వరలోనే తీర్చుతామని, అన్ని వార్డ్స్ లలో వాష్ రూమ్స్ కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు.కోశాధికారి సరళ వందన సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమం లో మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. పిల్లి సాంబశివ రావు, ఆర్. యం.ఓ డా అంబి శ్రీనివాస్,డా. వెంకట్ యాదవ్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ తిరుమల అసోసియేట్ ప్రెసిడెంట్ కార్తీక్, వరంగల్ జిల్లా కార్యదర్శి గుగులోత్ వీరేందర్ టీ.యన్.ఓ. ఏ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సట్ల సుజీవన్, ఐ యన్ టీ యూ సి జిల్లా నాయకులు వేణు,అవినాష్, లచ్చులు,సుప్రియ,రాజ్య లక్ష్మి,విజయ లక్ష్మి, చిన్నారి, దినేష్,ఉదయ్ కృష్ణ, అనిల్,లావణ్య, సంజీత,సుజిత, వందన మిగితా నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు.

# 12, 13న వికసిత యువభారత్ యువ పార్లమెంట్ పోటీలు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.




కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మార్చి 12 , 13వ తేదీల్లో జరుగు జిల్లాస్థాయి "వికసితి యువభారత్ యువ పార్లమెంట్ "పోటీలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా స్థానిక ఏవివి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ మరియు స్థానిక యూత్ను ఉద్దేశించి యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాంలో పాల్గొనాలంటే మీరు మైభారత్ పోర్టల్ లో మీరూ ఒక నిమిషం నిడివిగల వీడియోని అప్లోడ్ చేసి మిమ్మల్ని మీరు నమోదు చేసుకోవాలి. ఈ ఎన్రోల్మెంట్ అయిన వెంటనే ఒక స్క్రీనింగ్ జరిగి మీకు మెసేజ్ వస్తుంది దాని ద్వారా మీరు కాకతీయ యూనివర్సిటీలో జరిగే జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్లో పాల్గొంటారు. ఇందులో విజేతలు అయిన వారు స్టేట్ లెవెల్ ఆ విధంగా నేషనల్ లెవెల్ కెళ్ళి చట్టసభలో కూర్చుని మీ యొక్క వాయిస్ని యువర్ వాయిస్‌గా వినిపిస్తూ పార్లమెంటు సమావేశంలో పాల్గొనే అవకాశం లభిస్తుందని ,మోడీ గారి కళ అయిన 2047 కల్లా భారతదేశ అభివృద్ధి చెందిన దేశంగా" వికసిత్ భారత్గా "చూడాలి అని అనుకుంటున్నాం కావున యువశక్తి అంతా ముందుకు వచ్చి మీ యొక్క అత్యంతమైన విలువైన ఆలోచనలని పంచుకోవాలని తద్వారా మోడీ ని కలిసే ఆ విశేషమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని 18 నుంచి 25 మధ్యలో ఉన్న యువతి యువకులందరూ ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, ఎన్వైకే వారే కాక చదివిన వాళ్ళు, చదువు రాని వాళ్ళు కూడా యువకులై ఉంటే చాలు మీరు ఈ పోర్టల్ ద్వారా మీ వీడియోని అప్లోడ్ చేసి ప్రోగ్రాం లో పాల్గొనగలరని కోరుతున్నాము. అలాగే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళల చైతన్యం సమాజాభివృద్ధి" పై కార్యక్రమం నిర్వహించి కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏ వి వి కళాశాల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ అలాగే ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు సీనియర్ వాలంటీర్లు యువత పాల్గొన్నారు.

# తిడుగుగ్రామ మహిళలకు కానుక: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో తిడుగు గ్రామానికి బస్సు సర్వీసు**

**20 ఏళ్లుగా బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామస్థులు.**



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

ప్రజల కష్టాలు తెలిసే నేత వాటి పరిష్కరించడానికి చూపే చొరవ అంతా ఇంతా కాదు. ఈ మధ్య కాలంలో అలాంటి వారు అరుదు. వారిలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఒకరు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎప్పుడు ముందు ఉంటారు. హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యేగా గారి క్యాంప్ కార్యాలయంలో జఫర్గఢ్ మండలం, తిడుగు గ్రామానికి చెందిన మహిళలు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారిని కలిశారు. తమ గ్రామానికి 20 ఏండ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేసారు. మహిళల కష్టాలు విన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సోమవారం నుండి తిడుగు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. వరంగల్ బస్టాండ్ నుండి ఐనవోలు, గరిమెళ్ళపల్లి, తిడుగు, సాగరం గ్రామాల మీదుగా జఫర్గఢ్ వెళ్లే విధంగా బస్సురూట్ ఉండాలన్నారు. ఎమ్మెల్యే సూచనలతో అధికారులు బస్సు సర్వీసును వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. బస్సు సర్వీస్ ప్రారంభం రోజు తిడుగు గ్రామానికి అదే బస్సులో వస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం రోజు తమకు ఎమ్మెల్యే గుడ్ న్యూస్ చెప్పారు అంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతిభ పాటవాలకు నిలయం

**ఎంపీ రవిచంద్ర.**

నీలగిరి వార్త.




బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయని,మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం,కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు.సాయిరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నివాల్ - 2025 కు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హైదరాబాద్ యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, విద్యార్థులలో స్నేహభావం,క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇంత మంచి కార్నివాల్ ఏర్పాటు చేసిన యాజమాన్యం అభినందనీయమన్నారు.తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు పెట్టింది పేరని, గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు.మన తెలంగాణకు చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్,సిరాజుద్దీన్ క్రికెట్,నిఖత్ జరీన్ బాక్సింగ్, భద్రాచలం అమ్మాయి త్రిష,వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు.వీరితో పాటు ప్రజ్ఞానంద గుకేష్ సానియా మీర్జా,గోపీచంద్, జ్వాల తదితర ప్రముఖ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని బాలబాలికలకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,దిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు,మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య కార్నీవాల్ ఘనంగా జరిగింది.

# ముదిగొండలో మాజీ ఎంపీపీ సతీమణి దశదినకర్మ

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 8.



ముదిగొండ, మార్చి 08: ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి ఇటీవల మరణించగా, వారి దశదినకర్మ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు హాజరై, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి తీరని లోటును భగవంతుడు భర్తీ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, రైతు నాయకులు పోట్ల ప్రసాద్, పచ్చ సీతారామయ్య తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సామినేని హరిప్రసాద్ సతీమణి ధార్మికత, సద్గుణాలతో సమాజంలో గౌరవం పొందిన వ్యక్తి అని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



నాంపల్లి నీలగిరి వార్త మార్చి,08:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోనీ స్థానిక పోలీస్ స్టేషన్ లో మరియు దామెర గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్, ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడం గర్వకారణం అని అన్నారు. మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడి టీచర్లు తల్లోజు యాదమ్మ పొలగోని భాగ్యమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ మంగి పద్మ వి బి కే నక్క కవిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రం అందజేత



నాంపల్లి నీలగిరి వార్త మార్చి 08:

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లాలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాంపల్లి మండలానికి చెందిన ఎస్కే అశ్రబి చాంద్ ను కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల మహిళ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వారికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు మాధగోని మాధవి ఎన్నిక నియామక పత్రాన్ని అందజేశారు. నాంపల్లి మండల అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన అశ్రబి చాంద్ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, నా ఎంపిక సహకరించిన రాష్ట్ర, జిల్లా మహిళా కమిటీ సభ్యులకు, మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అంకిత్ కుమార్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ రోజు ఉదయం ఈస్ట్ జోన్ కార్యాలయమునకు చేరుకున్న అంకిత్ కుమార్ డీసీపీ రవీందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని అధికారులు నూతన డీసీపీని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

# ఎంపీ రవిచంద్రకి శ్రీ స్వామి సుగుణానంద గాయత్రి ఆశీస్సులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ అగస్త్య పీఠం స్థాపకులు శ్రీస్వామి సుగుణానంద గాయత్రి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని బహూకరించారు.ఎన్టీఆర్ జిల్లా వీరుళ్లపాడు మండలం నరసింహారావు పాలెంలో నెలకొల్పబడిన శ్రీ అగస్త్య పీఠం స్థాపకులు, నిర్వాహకులు శ్రీస్వామి సుగుణానంద గాయత్రి శనివారం ఉదయం ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పీఠం చిత్రపటాన్ని బహుకరించి, ఆశీర్వచనాలు పలికారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పరకాల నీలగిరి వార్త.



శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

# మహిళను మహిళగా గుర్తించినప్పుడే నిజమైన మహిళా సాధికారికత




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ వృత్తులలో రాణిస్తూ కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దుతున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు. మహిళను మహిళగా గుర్తించినప్పుడే నిజమైన మహిళా సాధికారికత వీరిలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, జయ భారతి హాస్పిటల్ డాక్టర్ జయ భారతి, ఎంతోమంది అనాథలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న సరోజిని వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు సరోజిని, భద్రాచలం సారపాక చుట్టుపక్కల వారికి ఎంతోమంది పిల్లలకు క్లాసికల్ మ్యూజిక్ నేర్పిస్తున్నటువంటి వెంపటి శ్యామల టీచర్ వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి సభ్యులు కడాలి నాగరాజు, యూసఫ్ మియా, కుమారి శర్వాణి పాల్గొన్నారు.

# చిరుమరి గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



ముదిగొండ నీలగిరి వార్త మార్చి 8.

చిరుమరి, మార్చి 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిరుమరి గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోలేటి అరుణ, మాజీ ఎంపీటీసీ చావగాని లలిత పాల్గొని, మహిళా హక్కుల పరిరక్షణ, సాధికారతపై మాట్లాడారు. కార్యక్రమంలో బండి నాగమణి, వినుకొండ రాణి, పల్లపాటి శాంతమ్మ, ధనమ్మ, ఉమా, కందుల పద్మ, వడ్డే భారతమ్మ, మారనేని లక్ష్మి, మండేపూడి పద్మ, అనిత, స్వాతి, ఉన్నాం లక్ష్మి, కేతినేని లక్ష్మి, నర్ర నాగమణి, నల్లగొండ శ్రీవిద్య, ముక్కు సత్యవతి, వెంకటమ్మ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు. మహిళా హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర మరింత బలపడాలని ఈ సందర్భంగా నేతలు సూచించారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన శ్రీస్వామి సుగుణానంద గాయత్ర




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 8

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ అగస్త్య పీఠం స్థాపకులు శ్రీస్వామి సుగుణానంద గాయత్రి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని బహూకరించారు. ఎన్టీఆర్ జిల్లా వీరుళ్లపాడు మండలం నరసింహారావు పాలెంలో నెలకొల్పబడిన శ్రీ అగస్త్య పీఠం స్థాపకులు, నిర్వాహకులు శ్రీస్వామి సుగుణానంద గాయత్రి శనివారం ఉదయం ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పీఠం చిత్రపటాన్ని బహుకరించి, ఆశీర్వచనాలు పలికారు.

# నీ కష్టంలో మేముంటాం

## టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

## జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో మార్చి 8 :

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని ఆభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే మంత్రిని కలిసి వినతి పత్రం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క గార్లతో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

దక్షిణ భారతదేశానికి ముఖ్య కూడలిగా ఉన్న కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్ గా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. తెలంగాణ పర్యటన నేపథ్యంలో శనివారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి నూతన బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఓ ఆర్ ఆర్ చుట్టూ నూతన బైపాస్ అలైన్ మెంట్ మార్చాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. ఈ విషయం పై వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బైపాస్ ను ఓ ఆర్ ఆర్ చుట్టూ అలైన్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. వరంగల్ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతుంది అంటే అందుకు వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధుల టీం వర్క్ తోనే సాధ్యమవుతుందని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ అప్ గ్రేడ్ పై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి ని మరోసారి కలుస్తా మని ఎంపీ తెలియజేసారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డి మహిళా మంత్రులను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గార్లను శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు

## ఎయిర్ పోర్టు భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి.

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి వినాశనకర విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయని ఈ క్రమంలో ప్రజా సమస్యలు పేరుకుపోయి పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఏకైక మార్గమని అందుకు అనుగుణంగా కార్యకర్తలు నగర ప్రజలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీలు సమస్యలతో విలయతాండవం చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని, ఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారాయని రాష్ట్రానికి వరంగల్ పట్టణాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి కనీసం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని పైగా వివిధ రకాల ప్రభుత్వ భూములు ప్రభుత్వ అధికారుల అన్నదండలతో యదేచ్చగా ఆక్రమించి అమ్మకాలకు కొనుగోలుకు పాల్పడుతున్న భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని పేదల నివాస స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య యగ్గెని మల్లికార్జున్ నగర నాయకులు నలివెల రవి రాయినేని ఐలయ్య పరిమళ గోవర్ధన్ రాజు జటబోయిన నరసయ్య అనుమాండ్ల శివ అనూష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



శనివారం కొమ్మల జాతర ప్రాంగణ ఆవరణంలో విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, పారిశుద్ధ్యం, తదితర సంబంధిత శాఖల అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, పారిశుద్ధ్యం, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కలిసి పని చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచినీటి వసతి, అత్యవసర సమయాల్లో చికిత్స అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూలైన్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# మహిళా సోదరిమణుల అభివృద్ధికై పెద్దన్న పాత్ర పోషిస్తున్న రేవంత్ రెడ్డి

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యాలయంలో ప్రపంచ కార్మిక మహిళా దినోత్సవం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ ఆధ్వర్యం లో ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ 1850 సంవత్సరాల కాలంలో గ్రామాలలో వ్యవసాయం సరిగా లేక పారిశ్రామిక రంగాలలో మహిళా మణులు పనిచేయుటకు వెళ్లేవారు కానీ అక్కడ పని భారం ఎక్కువై పని గంటలు 16 , 18 గంటలుగా ఉండేవి. ఆ పని గంటల సమయంలో చంటి బిడ్డలను చూసుకోవాలన్న ఆరోగ్య సమస్యలు ఉండి కొంచెం విశ్రాంతి తీసుకున్న ఆ సమయాన్నిబట్టి కూలి తక్కువ ఇచ్చేవారు . చాలీ చాలని వేతనాలు ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలతో మహిళల హక్కుల కోసము సోషలిస్ట్ ఉద్యమాలు మొదలై 1975 వ సంవత్సరం మార్చి 8న ఐక్యరాజ్యసమితిలో మీటింగ్ ద్వారా కొన్ని హక్కులు కల్పించబడ్డాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్యులు కొండ సురేఖ సీతక్క నిత్యము మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు. సీతక్క గారికి కొండ సురేఖ కి ప్రత్యేకంగా ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఎస్సీ సెల్ చైర్మన్ తాళ్లపల్లి కిరణ్ డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మగువే జగమంతా....!

- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు
- కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతుల
- వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో మార్చి 8:

మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని,ఇంటా...బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# సాయి మెరిట్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




ముదిగొండ నీలగిరి వార్త మార్చి 8.

ముదిగొండ మండల పరిధిలోని సాయి మెరిట్ హైస్కూల్ యందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల శంకరయ్య అధ్యక్షత వహించి, మహిళా సాధికారతపై విలువైన సందేశాన్ని అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు మహిళా ఉపాధ్యాయులను సన్మానించి, మహిళల సమాజంలో కీలకమైన పాత్రను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మహిళా దినోత్సవం ద్వారా మహిళల ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడం, వారి అభివృద్ధికి సహాయపడేలా సమాజం ముందుకు రావాలని ఉపన్యాసకులు సూచించారు.

# జెడ్ ఎం ఎస్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శనివారం వరంగల్ చౌరస్తాలోని జెడ్ ఎంఎస్ స్కూల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి చిన్నారులు తయారుచేసిన సైన్స్ ఫెయిర్. విభాగాలు తిలకించి చిన్నారులకు అభినందనలు తెలిపిన. వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# వరంగల్‌లో ఘోర ప్రమాదం

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లాలో శనివారం జరిగిన ఘోర ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ (34) కుటుంబంతో కలిసి కారులో స్వగ్రామానికి బయలుదేరాడు. అయితే, సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద అతనికి ఛాతీలో నొప్పి రావడంతో ఆసుపత్రికి వెళ్లేందుకు వెనుదిరిగారు. ఈ క్రమంలో యూటర్న్ తీసుకునే సమయంలో కారు అదుపుతప్పి ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడిపోయింది. ప్రమాదంలో కుమారుడు సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందగా, ప్రవీణ్, కుమార్తె చైత్రసాయి (4) గల్లంతయ్యారు. స్థానికుల సహాయంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టి, మృతదేహాలను వెలికితీశారు. అయితే, ప్రవీణ్ భార్య కృష్ణవేణి ప్రాణాలతో బయటపడింది. ఈ ఘటనతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదం నెలకొంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# మట్టేవాడ పోలీస్ స్టేషన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

మహిళా దినోత్సవం సందర్భంగా మట్టేవాడ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ అధికారులను ఘనంగా సన్మానించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం మడ్డవాడ ఇన్స్పెక్టర్ టి గోపి సబ్ ఇన్స్పెక్టర్ అయినటువంటి ఎస్ .విటల్, కే .నవీన్ కుమార్, డి. సాంబయ్య, టి. లచ్చయ్య సిబ్బంది పాల్గొన్నారు. గౌరవ ఏసిపి వరంగల్ శ్రీ నందిరాం గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తూ డిపార్ట్మెంట్కు మంచి పేరు తీసుకు వస్తున్నారని పేర్కొని మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ముదిగొండ పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు



ముదిగొండ నీలగిరి వార్త మార్చి 8.

ముదిగొండ, మార్చి 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళి, ఎస్సైలు ఆనంతరాములు, కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై హరితను ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తూ అద్భుత విజయాలు సాధిస్తున్నారని, పోలీస్ శాఖలో కూడా మహిళల సేవలు అమూల్యమని అధికారులు అన్నారు. మహిళా దినోత్సవం ఉత్సవంగా జరుపుకోవడంతో పాటు, మహిళా సాధికారత, సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**






ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి- 8

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10 వేల 500 కేసులు పరిష్కరించినట్లు, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ లో 12 వేల కేసులు పరిష్కారానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు, భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లాలోని కోర్టుల్లో 9 లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులకు సంబంధించి ప్రమాదంలో భర్త మరణించిన వసంత కు 14 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, ఉషారాణి-శివ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. ఉమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా

నీలగిరి వార్తా బ్యూరో మార్చి 8

కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ వాహనం బోల్తా కొట్టి కూలీలకు తీవ్ర గాయాలు ఏర్పడిన సంఘటన ఏటూరునాగారం మండలం రామన్నగూడెం వద్ద చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే రామన్నగూడెం గ్రామానికి చెందిన శ్రీరామ్ నరేష్ తన మిర్చి చేనులో మిరపకాయలు కోయడానికి ఛత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన వలస గొట్టికోయ కూలీలు మంగపేట మండలం కమలాపురం గ్రామం నుండి తీసుకువచ్చాడు సాయంత్రం వేళ మరల దింపడానికి 15 మందిని టాటా ఏస్ వాహనంలో తీసుకొని వెళ్ళాడు ఈ క్రమంలో రాంనగర్ దగ్గర టాటా ఏస్ వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది వాహనంలో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు అవడంతో క్షతగాత్రులను హుటాహుటిన అంబులెన్స్ వాహనంలో ఏటూరు నాగారం ఆసుపత్రికి తరలించారు క్ష తగాత్రుల్లో ఒకరికి కడుపునుండి పేగులు బయటకు వచ్చాయి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు స్థానిక ఎస్సై తాజుద్దీన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టీఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం






ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 8

వేడుకలు ఈరోజు టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీజెఎసి సెక్రెటరీ జనరల్ , టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని మహిళలు పోరాటం ద్వారానే తమ హక్కులను సాధించుకుంటారని అన్ని రంగాల్లో ముందుం టున్నారని ఇదే ఒరవడి కొనసాగించి తమ సామర్థ్యం నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల సమస్యల పట్ల ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని వాళ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో మహిళలు ఉన్న తమ వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకి అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు .స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ మహిళా సాధికారతకి తన వంతు కృషి చేయనున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, జాయింట్ సెక్రెటరీ శీలం రాధికా రెడ్డి కార్యవర్గ సభ్యురాలు నెల్లూరి విజయ,నాగలక్ష్మి,మహిళా విభాగం కార్యవర్గం వెంకటమ్మ, భావన వెన్నెల, కోమలి,శ్రావణి, సుజాత,జోష్న ,హసీనా, వసంత, రమ్య, రాంబాయి, షేక్ జరీనా, పద్మావతి, శ్యామల, లక్ష్మి, మాధురి, నాగలక్ష్మి, ఫాతిమా ఫార్వీన్ ,మాణిక్యం, రమాదేవి, పార్వతి, హిమబిందు మొదలగువారు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు ఉద్బోధ

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 8

బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయని,మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం,కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. సాయిరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నీవాల్ -2025 కు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,విద్యార్థులలో స్నేహభావం,క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇంత మంచి కార్నీవాల్ ఏర్పాటు చేసిన యాజమాన్యం అభినందనీయమన్నారు. తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు పెట్టింది పేరని, గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు. మన తెలంగాణకు




చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్,సిరాజుద్దీన్ క్రికెట్,నిఖత్ జరీన్ బాక్సింగ్, భద్రాచలం అమ్మాయి త్రిష,వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు. వీరితో పాటు ప్రజ్ఞానంద,గుఖేష్,సానియా మీర్జా,గోపీచంద్, జ్వాల తదితర ప్రముఖ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని బాలబాలికలకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేశారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడినా కూడా తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని,మూలాలను మర్చిపోకుండా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు పలికారు. కార్నీవాల్ కు హాజరయ్యేందుకు స్టేడియంకు చేరుకున్న ఎంపీ రవిచంద్రకు విద్యార్థినీ విద్యార్థులు కవాతు చేస్తూ,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. తమ ఆటపాటలతో అందరిని అలరించారు,క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఎంపీ రవిచంద్ర బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,దిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు,మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య కార్నీవాల్ ఘనంగా జరిగింది.

## మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి






**నగర మేయర్ గుండు సుధారాణి**

**జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న మేయర్, కలెక్టర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాలన్ శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలికలను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమంలో చేపట్టాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చెప్పడం జరిగిందని అందులో భాగంగానే బస్సు సిలిండరు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మహిళలకు ఇండ్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళా శక్తి పథకాన్ని శ్రీకారం చుట్టి మహిళలను కోటీశ్వరులుగా చేయడమమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. 600 ఆర్టిసి బస్సుల్లో 150 ఆర్టిసి బస్సులను మహిళ సంఘాలకు నిర్వహణకు అప్పజెప్పడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మానవునిగా ఆలోచిస్తే మహిళా పురుష లింగ అసమానత్వం ఉండదని, మహిళల పట్ల సభ్య ప్రవర్తన జరగదని కలెక్టర్ అన్నారు. భారత రాజ్యాంగంలో లింగ సమానత్వాన్ని ప్రాథమిక విధిగా చేర్చి తీసుకొని పలు చట్టాలు రూపొందించారన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలో మంచి పర్యావరణ ఉందని, మంత్రివర్యులు, ఎక్కువమంది ప్రజాప్రతినిధులు మహిళలు ఉన్నారని, వరంగల్ జిల్లాలో 60 శాతంకు పైగా మంది ఉద్యోగులున్నారన్నారు. సానుకూలతను పెంచుతూ ప్రతికూలతను తగ్గిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడు అందిస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సంవత్సర మహిళ దినోత్సవ అంశమైన ఎక్సెలరేట్ యాక్షన్ టువర్డ్స్ వుమెన్ అండ్ యాంగ్ చిల్డ్రన్ (మహిళలు చిన్న పిల్లలపై చర్యను వేగవంతం చేయండి)ను దృష్టిలో ఉంచుకుని సమాజం ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం మనం మనల్ని మనం అంకితం చేసుకుందామని కలెక్టర్ పిలువునిచ్చారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఆరోగ్యపరంగా మహిళల తోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు అందించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడి లచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ,స్థానిక కార్పొరేటర్లు సి డబ్ల్యూసి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.

## పాండురంగాపురం - మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరుకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 8

సారపాక (భద్రాచలం) వరకు తక్షణమే నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి

సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-కొండపల్లి రైల్వే ప్రాజెక్టుల మంజూరుకు లేఖ

ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల గారి అభ్యర్థనను కేంద్ర రైల్వే మంత్రి గారిని హైదరాబాద్ లో కలిసి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అందించినారు .రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , పాండురంగాపురం - మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైల్వే మార్గాన్ని సారపాక (భద్రాచలం) వరకు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలయితే భద్రాచలానికి తరలి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం లభిస్తుందని, యాత్రికుల సంఖ్య పెరిగే అవకాశముం దని మంత్రి పేర్కొన్నారు. గోదావరి నదిపై నిర్మించాల్సిన రైల్వే బ్రిడ్జి పనులను కూడా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు.



ముందుగా సారపాక వరకు రైల్వే లైన్‌ను పూర్తిచేస్తే, భక్తులు రైలు మార్గంలో సారపాక చేరుకుని, అక్కడి నుంచి బస్సులు మరియు ఇతర రవాణా సదుపాయాల ద్వారా భద్రాచలానికి చేరుకునే వీలుంటుందని వివరించారు.

ఈ సందర్భంగా, సత్తుపల్లి - కొవ్వూరు మరియు పెనుబల్లి (ఖమ్మం) - కొండపల్లి (అమరావతి) వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా కోరారు.

## నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.